17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 20 మార్చి 2024 | పేజీలు 10

# నేడు శ్రీవారి కళ్యాణం..

**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీమత్ ఖాద్రి లక్ష్మీన రసింహస్వామి ఉత్స వాలలో భాగంగా బుధ వారం రాత్రి (నేడు) శ్రీవారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ ఉత్స వానికి ఉభయ దారులుగా నామ రామచంద్రయ్యశెట్టి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తారు. స్వామివారి బ్రహ్మో త్సవాలలో కళ్యా ణోత్సవం అత్యంత వైభవంగా జరగ నుండగా స్వామివారి కల్యాణోత్సవంను కనులారా వీక్షించ డానికి పెద్ద ఎత్తున స్వామి వారి భక్తులు పాల్గొం టారు. ఆలయ ఈఓ శ్రీనివాస రెడ్డి, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నా రు. స్వామివారి కల్యాణ వేదికను వివి ధ రకాల పుష్పాలతో అలం కరణ గావించి మిరమిట్లు గొల్పే విద్యుత్ దీపాల మధ్య స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.



# సీటు వదలని రాముడు



- గత ఎన్నికలలో నేనే ఉన్నా ఇప్పుడు నేనే ఉంటా..
- అవినీతి ఆరోపణలతో ఉప తహశీల్దారు రాముపై ఎన్నికల కమిషనర్ కు వ్యక్తి ఫిర్యాదు
- రాముని వెంటనే బదిలీ చేయాలని ఎన్నికల కమిషనర్ ద్వారా కలెక్టర్‌కు ఆదేశాలు
- అనంతపురంకు బదిలీ కావాలని కలెక్టర్ ద్వారా ఆదేశాలు వచ్చినా గుంతకల్లులోనే ఉండేందుకు విశ్వ ప్రయత్నాలు
- ఎన్నికల కమిషనర్ ఆదేశాలు ఈ అధికారికి వర్తిస్తాయో వర్తించవో వేచి చూడాల్సిందే..

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఏ అధికారి అయినా మూడు సంవత్సరాలు లేదా ఐదు సంవత్సరాల కంటే ఒకే చోట విధులు నిర్వర్తిం చేందుకు వీలు లేదు. కానీ ఈ అధికారి గత ఎనిమిది సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వర్తిస్తూ ఉన్నాడు. ఇతనిపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చినా ఉన్నతాధికారులు ఎవరు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఇతని అవినీతి ఆరోపణలు తెలిసి ఈ ఎన్నికలలో ఇతను ఉండరాదు అని ఉన్నతాధికా రుల నుంచి బదిలీ కాపీలు వచ్చాయి. కానీ ఈ అధికారి వారి ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తూ ఇక్కడే ఉండేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమా చారం.

**వివరాల్లోకి వెళ్తే...**

ఎంతోమంది తహశీల్దారులు వచ్చిన ఇతడిదే హవా : గుంతకల్లులోనే ఉప తహశీల్దారు గా పనిచేస్తున్నటువంటి రాము 2017 వ సంవత్సరం సివిల్ సప్లై ఉప తహశీల్దారుగా పనిచేశాడు. తర్వాత బదిలీతో ఇదే మం డలంలో ఎన్నికల ఉప తహశీల్దారుగా విధులు నిర్వర్తించాడు. దాని తర్వాత 2019 ఎన్నికలలో కూడా ఎన్నికలా ఉప తహశీల్దారుగా పనిచేశాడు. అనంతరం ఎఫ్ఎసి తహశీల్దారుగా కొనసాగించాడు. తర్వాత 2023లో రెగ్యులర్ ఉప తాసిల్దారుగా పనిచేస్తూ వచ్చాడు గత ఎన్నికలలో ఎన్నికల ఉప తహసిల్దారు గా ఉన్నప్పుడు ఎన్నికలకు వచ్చినటువంటి నిధులను సరిగ్గా ఖర్చు పెట్టకుండా ఎన్నికల విధులకు వచ్చినటువంటి అధికారులకు సరైన సదుపాయాలు కల్పించకుండా వచ్చినటువంటి



నిధులను గోల్మాల్ చేసినట్లు ఇతనిపై అనేక ఆరోపణలు గతంలో వచ్చాయి. ఇతను ఉప తహశీల్దారుగా ఉన్నప్పటి నుంచి నలుగురు తహశీల్దార్ లు వచ్చి బదిలీ అయ్యారు. వారు తహ శీల్దార్లుగా ఉన్నా కూడా కార్యాల యంలో ఏ పని చేయాలన్నా ప్రతి ఒక్కరి ఇతని వద్దకే వెళ్లి పనులు చేయించుకునేవారు వారు తహశీ ల్దారుగా ఉన్న కార్యాలయాన్ని మొత్తం ఇతని గుప్పెట్లో పెట్టుకోవడం తహశీల్దారుగా ఇతనే వ్యవహరించడం ఇతనికే సాధ్యమైందని అనేక ఆరోపణలు వస్తున్నాయి.

వ్యక్తి ఫిర్యాదుతో బదిలీ వేటు : ఉప తహశీల్దారు రాము గత ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నాడని, గత ఎన్నికల్లో కూడా పని చేశాడని మళ్లీ

మిగతా 2

## కౌంటింగ్ కేంద్రాల్లో
# అన్ని ఏర్పాట్లు చేపట్టాలి
### – జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**



సాధారణ ఎన్నికల దృష్ట్యా నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాల్లో త్వరితగతిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికలు – 2024 కోసం కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్ల విషయమై సంబంధిత రిటర్నింగ్ అధికారులతో జెసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల్లో పార్కింగ్,

మిగతా 2

## ఎన్నికల వేళ సమన్వయంతో
# సమర్థవంతంగా పని చేయాలి
### – ఎలెక్షన్ వింగ్స్ తో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** త్వరలో జరుగనున్న ఎన్నికల వేళ... జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని ఎలెక్షన్ వింగ్స్ సమన్వయంతో సమర్థవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశించారు. ఎన్నికల కోసం ప్రత్యేకించి ఏర్పాటు చేసిన ఎలెక్షన్ వింగ్స్ తో ఆయన మంగళవారం తన ఛేంబర్లో సమావేశమయ్యారు. జిల్లా స్పెషల్ బ్రాంచి, లా అండ్ ఆర్డర్, సెబ్ , ఏ.ఆర్, సైబర్, ఐ.టి.కోర్, తదితర విభాగాల అధికా రులతో సమావేశమై ఆయా విభాగాలకు కేటాయించిన విధులను పక్కాగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అన్ని విభాగాలు ఏమి చేయాలో దిశానిర్దేశం చేశారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎస్ లక్ష్మినారాయణరెడ్డి, డీఎస్పీ ఎం.ఆంథోనప్ప, సి.ఐ లు జాకీర్ హుస్సేన్, ఇందిర, షేక్ జాకీర్, విశ్వనాథచౌదరి, సంజీవకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్
# సమక్షంలో 30 కుటుంబాలు చేరిక

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 24 వ వార్డు వైఎస్ఆర్సిపి యువ నాయకుడు సమీర్ ఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం టిడిపికి చెందిన 30 కుటుంబాలు వైఎస్ ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ హమ్మద్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, సంక్షేమ ప్రధాత వైయస్ జగన్మో హన్ రెడ్డి పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరిన వారికి తగిన గుర్తిం పునిస్తామన్నారు. పార్టీలో చేరిన జబీ బుల్లా, ఇంతియాజ్ తదితరులకు అభి నందనలు తెలిపారు. అదేవిధంగా అబద్ధపు హామీలు ఇస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి మరోసారి సిద్ధపడిన ప్రతిపక్షాల కూటమిని ఎవరూ నమ్మవద్దని సూచించారు. అలాగే రాబోయే ఎన్నికలలో కదిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గతంలో సాధించిన దాని కంటే అత్యధిక మెజారిటీ సాధిం చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, వైఎస్ఆర్సిపి నాయకులు పరికి సాధిక్ భాషా, సాదత్ అలీ ఖాన్, మున్సిపల్ కౌన్సి లర్లు, వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ గెలిస్తే
# రాష్ట్రంలో యువతకు ఉపాధి
### – జేసీ అస్మిత్ రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి వస్తే 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని మండల టిడిపి నాయకులు తెలిపారు. మంగళవారం తాడిపత్రి జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు అంకాలమ్మ వీధిలో కొండ కింద కాలనీలో బూత్ కన్వీనర్ మధురాజు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తే ఇంటిలో పతి విద్యార్థికి రూ.15000ల చొప్పున అంతేకాక మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం నిరుద్యోగ యువతకు 3000రూపాయలు నగదు, ప్రతి ఇంటికి ఉచితంగా మూడు సిలిండర్లు, ప్రతి మహిళలకు నెలకు 1500రూపాయలు చొప్పున నగదు ఇవ్వబడుతుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు టిడిపికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండు, వార్డు ఇంచార్జ్ మల్లికార్జున, బోయ సురేష్, రాము, కంబగిరి స్వామి, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇన్చార్జ్ అలవ కొండ చందు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేళలు

ఇఫ్తార్ ( సాయంత్రం)
6.31 ( బుధవారం )
సహరీ ( ఉదయం)
5.09 ( గురువారం )



## తెలుగుదేశం పార్టీలోకి పలువురి చేరిక

పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండలంలోని ఊటుకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీలోకి 32వైసిపి కుటుంబాలు పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. పరిగి మండలం మాజీ జెడ్పిటిసి బాలాజీ, నంజప్ప ఆధ్వర్యంలో ఊటుకూరు గ్రామానికి చెందిన వైసిపి పార్టీ కార్యకర్తలు చౌడప్ప, శివ మహేష్, చంద్ర, నారాయణప్ప వార్డు మెంబెర్ సోమశేఖర్, నాగరాజు, శీనా, గంగాధర్, శ్రీరామప్ప, నాగరాజు, నవీన్, లక్ష్మీనారాయణ, రవి, శివలింగ చౌడప్ప, ఆంజనేయులు, శ్రీధర్, రామకృష్ణ, శ్రీనివాసులు, లింగద్రి తెలుగుదేశం పార్టీలోకి చేరారు.

## మునుపెన్నడూ లేని విధంగా జిల్లా అభివృద్ధి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైసిపి ప్రభుత్వంలో మునుపేన్నడు లేనివిధంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వైఎస్ఆర్సిపి ఐటి వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం నగరంలోని ఎన్ జీఓ



హెూమ్ దగ్గర వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మునుపెన్నడూ లేని అభివృద్ధి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పట్టణంలో జరిగిందన్నారు. 311 కోట్లతో అర్బన్ లింక్ రోడ్లు మరో 300 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 15500 సచివాలయాలు 10500 విలేజ్ క్లినిక్ లు 10350 అర్బన్ హెల్త్ సెంటర్లు 550 అర్బన్ హెల్త్ సెంటర్లు 250 50,100 200 పడకల కొత్తఆసుపత్రులు నిర్మించార న్నారు. అరోగ్యశ్రీ ని 5 లక్షలనుండి ఏకంగా 25 లక్షలకు పెంచి వందల కొత్త రోగాలను చేర్చి పేద సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు అన్నారు.17వేల కోట్లతో నాడు నేడు లో భాగంగా పాఠశాలలు, కళాశాలలో అభివృద్ధి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వయ్యేస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సుధీర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్ నాయకులు నితిన్ రెడ్డి,నేహామ్యా పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి తీసుకెళుతున్న లారీ దగ్ధం..

**శింగనమల మేజర్ న్యూస్ :**



సింగనమల మండలం చక్రయ పేట వద్ద గడ్డి తీసుకెళుతున్న లారీ అగ్ని ప్రమాదం లో దగ్ధమయింది. మండలంలోని చక్రాయ పేట గ్రామం లోవరిగడ్డితో గుడివాడ నుంచి అనం తపురం వెళుతున్న లారీలో నిప్పంటుకో వడంతో ఈ ప్రమాదం జరిగి నట్టు తెలుస్తుంది. ప్రమాదవశాత్తు జరిగిం దా లేక ఎవరైనా నిప్పంటించారనేది తెలియాల్సి ఉంది అయితే. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో ద్విచక్రహంలో వెళ్తూ నిప్పంటించినట్టు డ్రైవర్ అనుమానం వ్యక్తం చేస్తున్నా డు. వరిగడ్డి కావడంతో మంటలు పూర్తిగా వ్యాపించాయి. ఫైర్ ఇంజన్ వచ్చేలోపే లారీ మొత్తం కాలి బుడిదయ్యేంది. సమాచారం అందుకున్న ఫైర్ అధికారులు అక్కడ చేరుకుని మంటలను ఆర్పేశారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## వడదెబ్బతో యువకుడు మృతి

### - అల్లుగుండులో విషాదకర ఘటన

నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండల పరిధిలోని అలుగుండు గ్రామానికి చెందిన యుగంధర్ యాదవ్ (29) సోమవారం అర్ధరాత్రి వడదెబ్బతో మృతి చెందారు. బంధువులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు యుగంధర్ యాదవ్ ఉన్న పలం గా అపస్మారక స్థితిలో ఇంటి వద్ద పడి ఉండ డంతో కదిరి హాస్పిటల్ కు తరలించగా మెరుగైన వైద్యం కోసంఅనంతపురం హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. మృతినికి భార్యతో పాటు మూడేళ్ల కుమారుడు ఉన్నారు. మృతిని భార్య మూడు నెలల గర్భవతి కావడంతో విషాద ఛాయల అలుముకున్నాయి. భార్య రోదించిన తీరు పలు వురికి కంటతడి పెట్టిం చాయి. మృతుడు కదిరి పట్టణంలో సూపర్ మార్ట్ నడుపు తూ వ్యాపారం జీవనం సాగించే వారని గ్రామ స్తులు తెలిపారు. కుటుంబ పెద్ద మరణించడంతో బంధువులు రోదించిన తీరు అక్కడున్న వారం దరిని కలిచివేసింది. ప్రభుత్వం ఆదుకోవా లని గ్రామస్తులు కోరుతున్నారు.



## సీటు వదలని రాముడు

మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు జరుగుతున్నటువంటి ఎన్నికలకు కూడా ఇతనిని ఏ విధంగా అనుమతి కల్పిస్తారని ఇతనిపై అనేక అవినీత ఆరోపణలు వచ్చాయని ఇతనిని వెంటనే బదిలీ చేయాలని ఎన్నికల కమిషనర్ కు లేక ద్వారా ఫిర్యాదు చేశాడు. దాంతో ఎన్నికల కమీషనర్ వెంటనే స్పందించి ఇతన్ని వెంటనే బదిలీ చేయాలని జిల్లా కలెక్టర్కు ఆదేశాలు జారీ చేశాడు. ఆయన ఆదేశాలతో జిల్లా కలెక్టర్ కూడా అనంతపురం కు బదిలీ కావాలని ఆదేశాలు మంజూరు చేసింది. కానీ ఇతను గుంతకల్లులోనే ఉండాలని ఈసారి ఎన్నికల్లో గుంతకల్లు లోనే విధులు నిర్వర్తించాలని ఇక్కడే ఉండేందుకు ఎంతో మంది తెలిసినా అధికారులు నాయకుల ద్వారా పై స్థాయి అధికారులకు తెలియపరుస్తూ విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనాప్పటికీ ఎన్నికల కమిషనర్ ద్వారా వచ్చినటువంటి బదిలీ ఆదేశాలు ఈ అధికారికి వర్తిస్తాయో వర్తించవో కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.ఇక్కడికి కొత్త అధికారి వస్తే వెంటనే బదిలీ చేస్తాం - గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి : ఇక్కడ పనిచేస్తున్న రాముని బదిలీ చేయాలని కలెక్టర్ ద్వారా ఆదేశాలు వచ్చాయి. కొత్త అధికారి ఇక్కడికి వచ్చిన వెంటనే ఇతనిని అనంతపురం కు బదిలీ చేస్తాం. ఇక్కడే ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు మాకేం తెలియదు. పై అధికారులు ఏం చెప్తే అది నిర్వర్తిస్తాం.

## కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలి..

మొదటి పేజీ తరువాయి

రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్స్ మ్యాప్స్ సిద్ధం చేయాలన్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్, ఆర్ఓలు జి.వెంకటేష్, వి.శ్రీనివా సులు రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, కరుణకుమారి, వసంతబాబు, వెన్నెల శీను, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే విజయం

### – మీకు మంచి జరిగి ఉంటే ఓటు వేయమని చెప్పిన దమ్మున్న ముఖ్యమంత్రి జగన్ – రాయచోటి ఎమ్మెల్యే

### – కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ ఇంటికి విచ్చేసిన రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

**కదిరి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను దక్క కుండా చేయా లన్న కుతంత్రాలతో కౌరవ సంఘం ఒకవైపు, రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న పాండ వ సైన్యం మరోవైపు అనే విధంగా ధర్మ యుద్ధం మని, ఇందులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూ ల్ నివాసానికి వచ్చి కలిశారు. కదిరి నియోజకవర్గంలో గతంలో కంటే అత్య ధిక మెజారిటీతో మా పార్టీ అభ్యర్థిని గెలిపిం చుకుంటామన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లా డుతూ రాజకీయ పార్టీ లతో పాటు నాయకు లకు ఉండాల్సిన విలు వలను చూపించిన నాయకుడు జగన్మో హన్ రెడ్డి అని తెలి పారు. కార్యకర్తలు, నాయకుడి గొప్పత నాన్ని చెప్పుకోగలిగిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంతో కుమ్మ క్కైన చంద్రబాబు నాయుడు ఎన్ని ఇబ్బందులు, వేధిం పులకు గురిచేసినా మా పొత్తు ప్రజలతో నేనని వ్యక్తిగత జీవితం కోసం రాజీపడనని చెప్పిన దమ్మున్న ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అన్నారు. ఐదేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోడీని టెర్రరిస్ట్ గా చూపించిన చంద్రబాబు నాయుడు నేడు ప్రపంచానికి గురు వు అని చెబుతు న్నా డని ఆరోపించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ని ఎదుర్కోలేక భయపడుతున్న చంద్రబాబు నాయుడు ఏ అజెండా లేని జెండాలన్నింటినీ కలుపుకొని కూటమి కట్టాడు. జగన్మోహన్ రెడ్డి 99.9 శాతం హామీలను నెరవేర్చి ఇంటింటికి వెళ్లి పథ కాలు అందాయా? లేదా? అని ఎమ్మెల్యేల ద్వారా అడిగించిన ఘనత మా ముఖ్య మంత్రికి దక్కుతుం దన్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడిని మీకు మంచి జరిగింటేనే నాకు ఓటు వేయండి అని అడిగిన



దమ్మున్న నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కితాబు ఇచ్చారు. అదే 2014లో ఇచ్చిన హామీలన్నీ నెరవే ర్చానని చెప్పి ఓటు అడిగే ధైర్యం మీకు ఉందా..? ఓవైపు 175కు 175 స్థానాల్లో పోటీ చేసి గెలుస్తామని ధీమాగా చెబుతున్న మా నాయకుడు ధైర్యం గా పేర్కొంటు న్నారని తెలిపారు.

కదిరి వైఎస్ఆర్సిపి అభ్యర్థి బి.ఎస్ మక్బూ ల్ కు అవకాశం కల్పిం చిన సీఎం జగనన్నతో పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో ప్రతి ఒక్కరూ ఆయన విజయం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, రాష్ట్ర సీఈసీ సభ్యుల పూల శ్రీనివాసరెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ ఎండీ ఇస్మాయిల్, వైఎస్ఆర్సిపి నాయకులు పరికి సాధిక్ భాష, సాదత్ అలీ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మండలాల వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొ న్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం అందజేత..

**శింగనమల మేజర్ న్యూస్:** శింగనమల మండలం తరిమెల గ్రామంలో నివాసం ఉంటున్న ముద్దలసుశీల ముద్దలనాగప్ప కుమారుడు నాగరాజు వివాహానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మంగళవారం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుం బాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్ ,మాజీ ఎంపీటీసీ, కుళ్ళాయప్ప శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, ప్రసాద్ నాయక్ దండు ప్రకాష్ , ఎర్రి స్వామి పాల్గొన్నారు.



## శ్రీనివాస న్యూరో ఆసుపత్రి యాజమాన్యంపై సుమోటో కేసు నమోదు చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** వైద్యుల నిర్లక్ష్యంతోనే ఇంటర్ విద్యార్థిని అంకిత మృతి చెందిందని, ప్రతిఫలంగా ఆ ఆసుపత్రి వర్గాలు మృతురాలి కుటుంబీకులతో డబ్బులతో సమస్యని పరిష్కరించే ప్రయత్నం చేసిందని, ఈ ఘటనలో సుమోటోగా స్వీకరించి డాక్టర్ వెంకటరమణ శ్రీనివాస న్యూరో పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈబి దేవికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంతపురం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ ,అధ్యక్షుడు ఆనంద్ కుమార్ మాట్లాడు తూ అనంతపురం మండల పరిధి లోని ఏ.నారాయణపురం పంచా యతీకి చెందిన అంకిత (19) వైద్యుల నిర్లక్ష్యం కారణం గా మృతి చెందిందని, ఈ ఘటనపై సమగ్ర జరిపి ఆస్పత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మోహన్ కృష్ణ, నగర ఆఫీస్ బేరర్ శ్రీకాంత్ ,షామీర్, పాల్గొన్నారు.



## జొన్న ఇగురు తిని 49 గొర్రెలు మృతి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామ సమీపంలో వెంకటంపల్లి తాండ గ్రామానికి చెందిన లాల్య నాయక్ గొర్రెలు బళ్లారికి వలస వెళ్లి వారి సొంత గ్రామానికి వెళు తున్న క్రమంలో రాత్రి నిద్ర కోసం గంగవరం సమీపంలో బస చేయడం జరిగింది. సాయంత్రం



వారు ఆగిన పొలంలో దున్నబడిన అపరిపక్వ ఎండిన జొన్న ఇగురు తిని అక్కడికక్కడే 49 గొర్రెలు మృతి చెందాయని తెలిపారు. ాపశు వైద్య అధికారి డాక్టర్ రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు ఆరా తీశారు. ఒక నెలలోపు వయసు కలిగిన జొన్న గడ్డిలో హైడ్రోజన్ సైనైడ్అనే విష పదార్థం ఉంటుందని నీటి లభ్యం సరిగా లేక సరిగా ఎదగని వయస్సు ఎక్కువగా ఉన్న ఎండు జొన్న గడ్డిలో కూడా ఈ విష ప్రదార్థం ఉంటుందని కనుక గొర్రెలు కాపర్లు పశువుల కాపర్ల తమ పశువులను మేపినప్పుడు ఈ విషయాన్ని గుర్తించుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోని మేపుకోవాలన్నారు. అనంతరం చనిపోయిన గొర్రెలకు పోస్ట్‌మార్టం చేయడం జరిగింది. కళ్యాణదుర్గం ప్రాంతీయ పశు వైద్యశాల సంచాలకులు శ్రీనివాస్ గుప్తా సంఘటన స్థలాన్ని సందర్శించి దీనికి సంబంధించిన సంపూర్ణ నివేదిక ఇవ్వాల్సిందిగా పశువైద్య అధికారికి సూచించారు. జిల్లా ఎంపీపీ సంఘం అధ్యక్షులు ఎంపీపీ పెద్దన్న, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పే స్వామి, కురుబ సంఘం అధ్యక్షులు దొన స్వామి సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు.

**పశు భీమాను సద్వినియోగం చేసుకోండి** : ఇటువంటి విపత్కర పరిస్థితిలో రైతులను ఆదుకోవడానికి పశువర్ధక శాఖ తరపున పశు బీమా పథకం అందుబాటులో ఉందని ఈ అవకాశాన్ని పాడిపశువులు ఎద్దులు, గొర్రెలు మేకలు కలిగిన ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని ఇటువంటి నష్టాలు బారిన పడకుండా కాపాడుకోవాలని డాక్టర్ రైతులు సూచించారు.

## సజావుగా పదవ తరగతి పరీక్షలు

**–రెండవ రోజు 40మంది విద్యార్థులు గైర్హాజరు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షలు రెండవ (హిందీ పరీక్ష) రోజు 40 మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2. శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, 3. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లలో మూడు కేంద్రాలలో 496మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 456 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని, 40 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాలేదని ఎంఈఓ తెలిపారు.

## మండల విలేకరుల సంఘం అధ్యక్షుడిగా సారెడ్డి

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి విలేకరుల సంఘం అధ్యక్షులుగా సారెడ్డి రామచంద్రారెడ్డిని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షు లుగా నారాయణస్వా మిని, గౌర వాధ్యక్షుడిగా షణ్ముఖ రెడ్డిని ఎన్ను కున్నారు. మంగళ వారం స్థానిక శివాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు మూలింటి జోగిరెడ్డి అధ్యక్షతన ఈ



నియామకం నిర్వహించారు. అనంతరం సారెడ్డి రామచంద్రారెడ్డిని శాలువా కప్పి పూలమాలవేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు రామచంద్ర రెడ్డి, గురు ప్రసాద్, రఘు, బండారు బాలకృష్ణ, తిరుమల్ రెడ్డి, సర్మాస్‌వలి, హుస్సేన్ తో పాటు పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు ఆర్థిక సాయం చేసిన ఆర్‌డిటి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని కమలపాడు గ్రామంలో మంగళవారం ఆర్డిటి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు ఆర్డిటి ఆర్థిక సాయం అందజేశారు. డ్వాక్రా గ్రూప్ మహిళలు ఆర్డిటికీ చెందిన మహిళలు ప్రతిరోజు రెండు రూపాయలు చొప్పున హుండీలో వేస్తూ ఫాదర్ పుట్టిన రోజు సందర్భంగా వాటిని ఉగాది పండుగ రోజు పంపిణీ చేయవలసి ఉండగా సెలవు దినం కావడంతో ముందు రోజు ముందుగానే హుండీలు పగలకొట్టి ఆర్థిక సహాయం చేశారు. ఫాదర్ చిత్రపటానికి పూలమాలవేసి మహిళలు నివాళులర్పించారు. ఇందులో ఆర్డిటి సిసి ఆంజనేయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వల్ల రైతులు నష్టపోయారు

**– మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు**





డి హీరేహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హులికల్ గ్రామపంచాయతీ కళ్లెం గ్రామం ప్రజలు గజమాలతో టిడిపి అభ్యర్థి కాల్వ శ్రీనివాసులను ఘనంగా స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులకు ఎలాంటి లాభం చేకూరలేదని, ప్రభుత్వం వల్ల రైతులు నష్టపోయారని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మండిపడ్డారు. మండల పరిధిలోని కళ్లెం గ్రామంలో ప్రతి ఇంటికి తెలుగుదేశం మేనిఫెస్టోలను ప్రజలకు వివరిస్తూ మంగళవారం నాయకులతో కలిసి విస్తృత పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ రాయదుర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలో ఈ కార్యకర్త ఎలాంటి వ్యక్తులను తెలియని మెట్టు గోవిందరెడ్డి ఆయన గెలిస్తే తెలియని మెట్టు గోవిందరెడ్డి, ఆయన గెలిస్తే రాయదుర్గం అభివృద్ధి చెందదని కాల్వ శ్రీనివాసులు అన్నారు. గత పది సంవత్సరాల నుండి తన స్వార్థం కోసం ప్రవర్తించే వ్యక్తి అని, అవగాహన లేని మెట్టు గోవిందరెడ్డి, చీమల పుట్టలో పాములు చేరినట్టు మెట్టు గోవిందరెడ్డి రాజకీయ ప్రస్తావన ఉందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి అత్యధిక సీట్లతో ప్రభుత్వం ఏర్పడుతుందని ,తెలుగుదేశం మేనిఫెస్టో, 6 గ్యారంటీలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని కాల్వ శ్రీనివాసులు అన్నారు. రాయదుర్గం ప్రాంతంలో నన్ను ఎమ్మెల్యేగా ఎన్నుకున్న ప్రజలకు, నేను అభివృద్ధి చేశానని, తెలుగుదేశం పార్టీ చెప్పిన విధంగా అభివృద్ధి చేస్తుందన్నారు.రాక్షస పాలన అంతం కావడానికి రాష్ట్ర ప్రజలంతా వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాయదుర్గం ప్రజలు 50 వేల ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపిస్తున్నారని కాల్వ శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యు హనుమంత్ రెడ్డి, కాదలూరు పటేల్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ గంగాధర, ఎంపిటిసి మొండి మల్లికార్జున రెడ్డి, టంకశాల హనుమంతు, కళ్లెం తిప్పేస్వామి, టిడిపి కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివాదాస్పద కుంటస్థలం పనులు నిలిపేసిన సీఐ



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని గంగమ్మ గుడి వద్ద నుంచి కుంట కట్టలో ఉన్న స్థలం రోజురోజుకి వివా దా స్పదంగా మారు తుంది. దేవాలయానికి చెందిం దని యాదవ కులస్తులు ఆరోపణ చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మంగళవారం స్థలం నాదంటూ పనులు ప్రారంభించారు. వచ్చి పనులు సాగిస్తుండగా పంచాయతీ సర్పంచ్ మరియు కొందరు వచ్చి ఇది పంచాయతీ స్థలమని మీరు ఎలా స్థలంలో నిర్మాణాలు చేపడతారంటూ పనులు నిలిపివేశారు. అనంతరం సర్పంచ్ స్థానిక సీఐ నాగార్జున రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారాన్ని చేరవేశారు. అక్కడ బేల్దారి పనులు చేస్తున్న వారిని పనులు చేయవద్దంటూ సీఏ నాగార్జున రెడ్డి పనులు నిలిపివేశారు. బాధితులు మాత్రం నా దగ్గర రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయంటూ తెలపడంతో సర్పంచ్ మాత్రం అవి దొంగ పత్రాలని పంచాయతీ స్థలానికి ఎవరు రిజిస్ట్రేషన్ చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు సీఐ మీకు ఏదైనా ఉంటే పంచాయతీ బోర్డులో అనుమతి పత్రాన్ని తెచ్చుకోవాలంటే సూచించారు. చేస్తున్న పనులు ఆపివేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఏదేమైనా రోజురోజుకు యాడికి లో ఆక్రమణలు పెరిగిపోతుందని, ప్రజల్లో ఆవేశం మరోసారి కట్టలు తెలుసు కోబోతుందని తెలుస్తుంది. వీటిని పంచాయతీ అధికారులు దగ్గరుండి పరిష్కారం చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉందని వారు తెలిపారు.

## ఎస్పై ఆధ్వర్యంలో గ్రామ సభ



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి హిరేహాల్ మండల పరిధిలోని తిమ్మాలాపురం గ్రామాన్ని ఎస్పై గురు ప్రసాద్ రెడ్డి సందర్శించి గ్రామస్థులతో గ్రామ సభ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్ల సందర్భంగా ఎక్కడైనా గొడవలు సృష్టిస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, అంతేకాకుండా ఎన్నికల నియమావళి గురించి, మహిళా చట్టాల గురించి, రోడ్డు భద్రత నియమాలు గురించి, చైల్డ్ మ్యారేజ్ గురించి గ్రామ ప్రజలకు వివరించారు.

## దుర్గం తెలుగుదేశం పార్టీనీ గెలిపించాలి

**– టిడిపి అభ్యర్థి అమిలినేని వర్గం**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం అభివృద్ధి పథంలో నడిపించాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోనే జరుగుతుందని అందుకు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేస్తూ తెలుగుదేశం ఉమ్మడి జనసేన, బిజెపి, టిడిపి నాయకత్వాన్ని బలపరుస్తూ రాబోవు ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకొని రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతామని టిడిపి పార్టీ అభ్యర్థిగా అమిలినేని సురేంద్రబాబు ఇక్కడకు వచ్చారని ఆయన సతీమణి సురేంద్రబాబు భార్య రమాదేవి పార్టీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. మంగళవారం కళ్యాణదుర్గం పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ అదేవిధంగా పట్టణంలో నీ పలు కాలనీలో ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే రాష్ట్ర పురోభివృద్ధికి దోహదపడుతుందని తెలుగుదేశం అభ్యర్థిగా అమలేని సురేంద్రబా బును అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా ప్రతి ఒక్కరిని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా లక్ష్మీ చెన్నకేశవ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ బ్రహ్మోత్సవాలు సంద ర్భంగా మంగళవారం పుష్పక విమానం వాహనంపై చెన్నకేశవ స్వామి భక్తులకు దర్శనమిచ్చాడు. మంగళ వారం ఉదయం నుంచి అంకురార్పణం, ధ్వజ ఆరోహణ, అభిషేకా లు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 8:30 గంటల నుండి ఉత్సవమూర్తులను చిన్న



రథంపై ఉంచి పురవీధిల గుండా ఊరేగింపు చేశారు.

## బాలింతకు పుట్టినిల్లు ఆశ్రమం చేయూత..



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ నిర్మల మురళి తన ఔదార్యాన్ని మరోసారి చాటుకున్నారు. నగరానికి చెందిన గంగమ్మ కోడలు నాగరత్న అనే బాలింత తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ట్రస్ట్ సభ్యులు సౌజన్య హరినాథ్ రెడ్డి సహకారంతో రెండు నెలలకు సరిపడా 25 రకాల సరుకులు, చిన్నారి పేరిట డిపాజిట్ చేసేలా రూ. 5 వేల నగదు అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన పల్లె



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు కుటుంబాలను మంగళవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఇందులో భాగంగా పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లికి చెందిన కిషోర్ నాయక్ అనారోగ్య కారణంగా మృతి చెందడంతో వారి ఇంటివద్దకు వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్ని విధాలా అండగా ఉంటానని ధైర్యం చెప్పి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఏ కష్టం వచ్చిన తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవలే అనారోగ్య కారణంగా మరణించిన లక్ష్మన్న కుటుంబాన్ని పరామర్శించి, అన్నివిధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట తెలుగుదేశం మండల కన్వీనర్లు, రామాంజనేయులు, విజయకుమార్, తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్..



హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం మున్సిపల్ పరిధిలోని కొల్లకుంట, కొట్నూరు ,మోతుకపల్లి లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం నియాజకవర్గం రిటర్నింగ్ అధికారి,సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లోని ర్యాంప్ లు, లైటింగ్, త్రాగునీరు, మరుగుదొడ్ల మరమత్తులను పరిశీలించారు. అదేవిధంగా కొట్నూరు లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గల పోలింగ్ కేంద్రం 17 ను మోడల్ పోలింగ్ కేంద్రంగా గుర్తించడం జరిగినది.ఈ కార్యక్రమంలో హిందూపురం తహసిల్దార్ సీ హచ్ శివ ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి,మునిసిపల్ కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ అమరేంద్ర, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ రెడ్డి శేఖర్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా రమేష్ జన్మదిన వేడుకలు..

- బలిజ యువజన సంఘం.. రమేష్ యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు..
- పలుచోట్ల అన్నదానాలు.. మహిళ వృద్ధాశ్రమంలో చీరలు పంపిణీ

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ మాజీ గౌరవ అధ్యక్షులు, రాయలసీమ బలిజ మహా సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షులు రమేష్ రాయల్ జన్మదిన వేడుకలు అటహాసంగా జరిగాయి. మంగళ వారం స్థానిక శ్రీనివాస్ నగర్ బాలా జీ కళ్యాణ మండపంలో రాయలసీమ బలిజ సంఘం ముఖ్య నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సేవా కార్యక్రమాల్లో భాగంగా రాయలసీమ బలిజ యువజన సంఘం, రమేష్ యువసేన ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తాడపత్రి బస్టాండ్ వద్ద ఉన్న చిన్న హొటల్లో ఉదయం అల్పా హార పంపిణీ, ప్రభుత్వ ఆస్పత్రి వద్ద 500 మందికి అన్నదానం, కమలానగర్ మహిళ వృద్ధాశ్రమం వద్ద అన్నదానం చీరలు పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో రవి, గురుమూర్తి, మల్లి, అంబారు వీధి రవి, సోను సుధారెడ్డి రిషివర్ధన్ వినోద్ రేవంత్ దినేష్ రూపానాని లడ్డు బావుల్లి,పాల్గొన్నారు.





## అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న జగనన్న

### - మంత్రి ఉషశ్రీ - వైకాపా అభ్యర్థి శాంతమ్మ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** దళిత బాంధవుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను మన జగనన్న అమలు చేస్తున్నారని రాష్ట్ర శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ అన్నారు. ఆమె స్థానిక రంగమహాల్లో ఏర్పాటు చేసిన దళిత ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హిందూపురం పార్లమెంట్ వైకాపా అభ్యర్థి శాంతమ్మతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దళితుల పట్ల వారిలో చైతన్యం కలిగించడానికి అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించడానికి చేయుతనందిస్తున్నారని, దళిత పక్షపాతిగా నిలుస్తున్నారని వారన్నారు. మనమంతా ఆర్థికవేత్త, గొప్ప సంస్కర్త, మేధావి అయిన బిఆర్ అంబేద్కర్ వారసులమని, రాజ్యాంగ పరంగా కల్పించిన స్వేచ్ఛా స్వతంత్రాల వల్ల ఈ రోజు దేశంలో బడుగు, బలహీన, హరిజన గిరిజన వర్గాలైన మనం స్వేచ్ఛంగా తిరుగుతున్నామని, దీనికంతా ఆయన చలువేనని ఆమె కొనియాడారు. బాబాసాహెబ్ బాల్యాన్ని గుర్తు చేస్తు ఆ రోజుల్లో పెత్తందారులు నడిపే పాఠశాలలో ఆయన ఎదుర్కొన్న సమస్యలను గుర్తు చేస్తు నేడు అణగారిన వర్గాలు ఆ సమస్యలను ఎదుర్కొకుండా ఉన్నత విద్యలను చదవడానికి మన ముఖ్యమంత్రి అనేక అవకాశాలను మనకు కల్పించాడని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అంబేద్కర్ బాటలో నడుద్దామని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడలో కోట్ల రూపాయల వ్యయంతో 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మన ఆత్మగౌరవాన్ని దేశానికి చాటి చెప్పిన ఘనత మన ముఖ్యమంత్రిదేనని వైకాపా హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ అన్నారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సుమారు వంద టికెట్లు బడుగు బలహీన వర్గాలకు కేటాయించిన ఘనత మన ముఖ్యమంత్రిదేనని, మనమంతా ఈ రాష్ట్రానికి మరోమారు జగన్ను ముఖ్యమంత్రి చేయడానికి కృషి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీలా నరసింహమూర్తి, పాలసముద్రం సర్పంచ్, గంగప్ప, నార్సింగ్ పల్లి సర్పంచ్ లక్ష్మిదేవి, గంగాధర, వానవోలు నారాయణ, రమేశ్‌బాబు, నరసింహులు, కెఎన్ బాబు, సి ఓబులు కుమార్, విజయ్‌కుమార్, వెంకటేశ్, లక్ష్మినారాయణ, రామకృష్ణ, రామాంజి, నరసింహప్ప, కిష్టప్ప, నారాయణప్ప, సోము తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కమిషన్ సూచనలు కట్టుదిట్టంగా అమలు చేయాలి

### - సీ-విజిల్ యాప్ ను మరింత బలోపేతం చేయాలి - జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి మంగళవారం ఎన్నికల సంసిద్ధత, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ , రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రిటర్నింగ్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో ఎన్నికల కమీషన్ సూచనలు కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ (ఎంసిసి) అమలుపై ఇచ్చిన సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మండల స్థాయి అధికారులతో సమావేశం పెట్టుకొని ప్రభుత్వ కార్యాలయాలపై ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు, ఫోటోలను, ఇతర క్యాలెండర్లు, జెండాలను, బస్టాండ్, రైల్వే స్టేషన్లలో, రోడ్డు కిరువైపులా, మీటింగ్ ప్రాంతాల్లో అన్ని హోర్డింగులను తక్షణమే తొలగించేలా రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్.ఎస్.టి టీంలు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి క్షేత్రస్థాయిలో తిరగాలని, ఎంసిసి పకడ్బందీగా అమలవుతుందా లేదా అనేది పరిశీలించాలన్నారు. ఎఫ్.ఎస్.టి టీంకి ఏ ఫిర్యాదు వచ్చినా సంబంధిత ఆర్ఓలకు వెంటనే రిపోర్ట్ అందించాలన్నారు. వాలంటీర్లు రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనరాదని, ఎవరైనా పాల్గొంటే తగు చర్యలు తీసుకోవాలన్నారు. సీ-విజిల్ యాప్ ను మరింత బలోపేతం చేయాల న్నారు. సీ-విజిల్ యాప్ నుంచి వచ్చిన ఫిర్యాదులు 100 నిమిషాలలోపు పరిష్కరించాలని, ఇది చాలా ముఖ్యమైన అంశమన్నారు. సీ-విజిల్ యాప్, అడ్వర్స్ న్యూస్, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఎన్నికల కమీషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే విచారణ



చేసి రిపోర్టులను అందజేసేలా చూడాలన్నారు. వెంటనే అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, ఆడిటింగ్ టీంలు యాక్టివేట్ చేయాలని ఆదేశించారు. అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్పోస్టులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అక్కడి నుంచి వెబ్ క్యాస్టింగ్ జరగాలన్నారు. సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించిన ప్రతిపాదనలు మంగళవారంలోగా తప్పనిసరిగా జిల్లా కేంద్రానికి పంపించాలన్నారు. ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములలో సివిల్ పనులు వెంటనే పూర్తి చేయాలని, స్ట్రాంగ్ రూములలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నుంచి వస్తున్న సూచనలు ఎప్పటికప్పుడు చదువుకుని అమలు పరచాలని సూచించడం జరిగింది. హోమ్ ఓటింగ్ కు సంబంధించి పోలింగ్ కేంద్రానికి రాలేని, మంచానికే పరిమితమైన వారికి హోమ్ ఓటింగ్ కల్పించడం జరుగుతోందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగే సమావేశాలలో ఈ విషయమై వారికి తెలియజేయాలన్నారు. హోమ్ ఓటింగ్ కి సంబంధించిన టీంలను ఏర్పాటు చేసి వివరాలు తమకు అందజేయాలన్నారు. ఎన్నికల కోసం అన్ని విధాల సన్నద్ధం కావడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ తెలపడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రిటర్నింగ్ అధికారులు జి.వెంకటేష్, రాణి సుస్మిత, రాంభూపాల్ రెడ్డి, కరుణకుమారి, వసంతబాబు, వెన్నెల శీను, నోడల్ అధికారులు అప్పాజీ, భాస్కర్, ఉమామహేశ్వరమ్మ, శ్రీనివాసనాయక్, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ అధికారికి నాయకుల కృతజ్ఞతలు..

**కదిరి, మేజర్ న్యూస్ :** రెగ్యులరైజేషన్ ప్రక్రియకు మూడు నెలల పాటు అహర్చనలు శ్రమించి అన్ని జిల్లాల వారితో కోఆర్డినేషన్ చేయించి చిరకాల స్వప్నాన్ని సహకారం చేశారంటూ డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ అధికారిని పద్మావతికి అసోసియేషన్ సభ్యులు మంగళ వారం ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియ జేశారు. పద్మా వతి, ఇతర అధికారు ల కృషి ఈ ప్రక్రియ వేగవంతంగా పూర్తి అయిందని తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో రాష్ట్ర కాంటాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మణికాంత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగా ల కరుణాకర్ రెడ్డి కోశాధికారి శ్రీరామ్ రమేష్, సభ్యులు పాల్గొన్నారు.



## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి టిఎన్ దీపికా వేణును కలిసిన వైసిపి బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన రమేశ్



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడిగా మరోసారి కొనసాగించినందుకు కృతజ్ఞతగా హిందూపురం నియోజక వర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి టియన్ దీపికా వేణును మర్యాద పూర్వకంగా రమేశ్ కలవడం జరిగింది. ఈ సందర్భంగా రమేశ్ ఆమెకు శాలువా కప్పి బొకే అందజేసి ప్రత్యేక ధన్యవాదాలతో కూడిన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గిరిధర్ రాజు, అంజినరెడ్డి రామచంద్రారెడ్డి లక్ష్మీపతిరెడ్డి నరసింహారెడ్డి నబీరసూల్లా తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే దుద్దుకుంట సమక్షంలో పార్టీలోకి చేరిక



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిం చారు. అందులో భాగంగా మం డలంలోని టీకుంట్లపల్లి కి చెందిన 15 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్ఆర్సిపిలోకి చేరాయి. పార్టీలకు చేరిన వారిలో హెూటల్ చాంద్ భాషా, అంగడి చంద్రమౌళి నాయుడు, ఉషారాణి, గొల్లపల్లికి చెందిన శంకరప్ప, బసప్పగారి పల్లి ఆంజనేయులు, ఎల్ల ప్ప, రెడ్డమ్మ, అశోక్, లీలావతి, పెద్ద రామాంజి, రమణప్ప, మంజులమ్మ, తుల సమ్మ తదిరులు ఉన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులై ఎమ్మెల్యే సమక్షంలో తాము పార్టీలకు చేరినట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్ర తినిధులు పాల్గొ న్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసిన డాక్టర్ బత్తల హరిప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డిని తాడేపల్లి నందు సీఎం క్యాంప్ కార్యాల యంలో మంగళవారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్య క్షులు డాక్టర్ బత్తల హరిప్ర సాద్, సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణలు కలిశారు. రానున్న ఎన్నికల్లో కదిరి నియోజవర్గం పై ముచ్చటగా మూడోసారి వైసీపీ జెండా ఎగరవేస్తామని ముఖ్యమంత్రితో పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా అని ముఖ్యమంత్రి జగన్ కు పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు.

## జనసేన పార్టీ కోసం ఆడియో రూపొందించిన కాయగూరల లక్ష్మీపతి..

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు చేతుల మీదుగా ఆడియో ఆవిష్కరణ..**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** రానున్న 24 వ సంవత్సరం ఎలక్షన్ సంగ్రామంలో జనసేనకు కొత్త ఊపు ఇచ్చేలా జనసేన నాయకుడు సినీ నిర్మాత కాయగూరల లక్ష్మీపతి ఆడియోను రూపొందించారు. అంతేకాకుండా ఈ ఆడియో సిడి ని రాష్ట్ర ప్రధాన కార్య దర్శి నాగబాబు చేతుల మీదుగా మంగళవారం మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం నాగబాబు మాట్లాడుతూ ఆడియో చాలా బాగుంది ఎలక్షన్ల కోసం వాడుకుందామని లక్ష్మీపతికి తెలిపారు. ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టించేలా, అవినీతిపరుల ఆట కట్టించేలా, కార్యకర్తలకు నూతన ఉత్సాహాన్ని నింపుతూ, నాయకులు వారి బాధ్యత ను గుర్తెరిగేలా ప్రహసనంలా ఈ పాట సాగుతుంది. కార్యక్రమంలో అనంతపురం జిల్లా అర్బన్ ఇంచార్జి టిసి వరుణ్, కాయగూరల లక్ష్మీపతి, చైతన్య కృష్ణ పాల్గొన్నారు.



### నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపాను..

## మరోసారి ఆదరించండి : ఎమ్మెల్యే

**- మండలంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించారని.. అభి వృద్ధిని చూసి, తమ ప్రభుత్వాన్ని ఆదరించి, అభిమానించాలని ఎమ్మెల్యే దుద్దుకుం ట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మె ల్యే శ్రీధర్ రెడ్డి మండ లంలోని తుమ్మల కుంట్ల పల్లి పంచా యతీలో గల పెద్ద సానివారిపల్లి, ఎగువ చెర్లోపల్లి, బసప్ప గారి పల్లి, తాటి మేకల పల్లి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకా లు గురించి వివరిస్తూ, ప్రజలను ఆప్యాయ తగా పలకరిస్తూ ప్రచారం నిర్వహించా రు. ఎమ్మెల్యే ప్రజలకు వివరిస్తూ ప్రజా సంక్షే మమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని త్వరలో జరిగే ఎన్నికలలో అఖండ మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. ప్రతి పక్షాలు చెప్పే మాట లు నమ్మి మోసపో కండి అని, మరొక మారు జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తే.. అనేక సంక్షేమ పథకాలు అందిస్తాడని ఆయన తెలియజేశారు. పారద ర్శకంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్న జగన్మోహన్ రెడ్డికి,



మీ ఎమ్మెల్యే, మీ బిడ్డ, దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అంతకు ముందు ఎమ్మెల్యేకి నాయకులు, కార్యక ర్తలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో మండల రూరల్ కన్వీనర్ రాజు నాయుడు, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, స్థానిక సర్పంచ్ శ్రీదేవి, ఎంపీటీసీ, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, డీలర్, మధు నాయుడు, చంద్ర మౌళి, టౌన్ కన్వీనర్, కృష్ణారెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకులు షామీర్ భాష, సర్పంచ్ రామచంద్ర రెడ్డి, తో పాటు స్థానిక నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గవి సిద్దేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే కేశవ్..



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గవి మఠం చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉరవకొండ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ గవి సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మంగళవారం పయ్యావుల కేశవ్ తెదేపా నాయకులు కార్యకర్తలతో కలిసి చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యారు. తొలుత పయ్యావుల కేశవ్ పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గవి సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న పయ్యావుల కేశవ్ పేరు మీద అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. తదుపరి చంద్రమౌళీశ్వర స్వామిని దర్శించుకుని మహారథోత్సవంలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి మహారదాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దేవినేని పురుషోత్తం, జంగడి గోవిందు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, ప్యారం కేశవానంద, మాజీ ఎంపీటీసీ సుంకన్న, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, నిమ్మల ప్రసాద్, శంకర్ సుదర్శన్, తాజుద్దీన్, ఈడిగ విశ్వనాథ్, మణీ చౌదరి పాల్గొన్నారు.

## గవి మఠం బ్రహ్మోత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. మంగళవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలిసి రథోత్సవంలో పాల్గొన్నారు. తొలుత పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆశీర్వచనం అందుకున్నారు. అనంతరం గవి సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకుని చంద్రమౌళీశ్వర స్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తదుపరి రథోత్సవం పూజలో పాల్గొని భక్తులతో కలిసి బ్రహ్మ రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ సర్పంచ్ లలితమ్మ, ఎంపీపీ వెలుగొండ నరసింహులు, వైస్ సర్పంచ్ వన్నప్ప, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు జోగి వెంకటేశులు, కొడికి గోవిందు, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవ రాజ్, మూలగిరిపల్లి ఓబన్న, వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, వార్డు సభ్యురాలు ఓబులమ్మ, ఎర్రి స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యం - జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి చంద్రన్న తోనే సాధ్యమంటూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడు గ్రామం బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మంగళవారం పర్యటించారు. ఇందులో భాగంగా ప్రజలను పల కరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ పర్యటించారు. అలాగే దేశ రాజకీయాల్లో ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇవ్వగల ఏకైక వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని అలాగే అన్ని వర్గాల అభివృద్ధి చెందేలా మేనిఫెస్టో ప్రకటించారని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టిడిపి కార్యకర్తలు, టిడిపి నాయకులు, జెసి అభిమానులు, జనసేననాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కారు ఆటో ఢీ - ఒకరికి తీవ్ర గాయాలు



**మడకశిర మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు యాధృచ్చి కంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్ర గాయాలు పాలు అయిన సంఘటన మం గళవారం మండల పరిధిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు... మడకశిర పట్టణం దళిత వాడకు చెందిన అంజి ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తు వస్తున్నాడు. దైనంద న జీవనంలో భాగంగా ఆటోలో హిందూపురంకు మంగళవారం వెళ్ళి తిరిగి వస్తూ మార్గమధ్య మండల పరిధిలోని కళ్ళుమరి గ్రామం వద్ద హైవే లో వస్తుండగా ఎదురుగా అమరాపురం మండలం కు చెందిన ఓ కారులో పలువురు స్వంత పని నిమిత్తం వెళ్తూండగా ఎదురెదురుగా కారు , ఆటో ఢీ కొట్టున్నాయి. ఈ ఘటనలో ఆటో పూర్తిగా దెబ్బ తినగా కారుకు స్వల్పంగా డామేజు అయ్యింది. ఇదిలా వుండగా డ్రైవర్ అంజి తీవ్రంగా రక్త స్రావంతో కూడిన గాయలతో పాటు కాలు పూర్తిగా దెబ్బతినడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి వుంది.

## కొత్త ఓటు నమోదుకు అవకాశం..

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించింది. ఈ మేరకు మంగళవారం ఎన్నికల కమిషన్ ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో మే నెల 13వ తేదీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ నెల 15వ తేదీ లోగా 18 ఏళ్లు నిండిన యువత ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకొని వారు ఉంటే ఓటు నమోదు చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించింది. 18 ఏళ్లు నిండిన తర్వాత తమ ఆధార్ కార్డు తీసుకెళ్లి సంబంధిత ఎన్నికల అధికారుల ద్వారా ఓటు కొత్తగా నమోదు చేసుకోవచ్చని ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని యువత వినియోగించుకొని ఓటు హక్కు పొంది ప్రజాస్వామ్య దేశంలో ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాలిష్ బండలు మీద పడి ముగ్గురికి తీవ్ర గాయాలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కదిరి -హిందూపురం మెయిన్ రహదారి ముందు మంగళవారం జరిగిన ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయా లు అయినట్లు బాధి తులు తెలిపారు. తమిళనాడు నుండి ఒడిసి మండల కేంద్రానికి పాలిష్ బండలు తెచ్చిన లారీలో నల్లమాడ మండలానికి చెందిన నాగరాజు, హరి, ఒడిసి కి చెందిన సల్మాన్, అను ముగ్గురు బండలను దించు తుండగా, పాలిష్ బండలు ముగ్గురు మీద పడడంతో హరి కి కాళ్లు, చేయి, నాగరా జుకి కాళ్లు, సల్మాన్ కు కాళ్లు విరిగినట్లు బాధి తులు ఆవేదన వ్యక్తం చేశారు. కూలి ద్వారా జీవనం చేసుకునే ముగ్గురికి కాళ్లు విరగ డంతో తీవ్ర మనోవే దనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే నల్లమాడ చెందిన ఇద్దరినీ, వైద్య చికిత్సల కోసం, పుట్టపర్తి ఆసుపత్రికి తరలిం చారు. అనంతరం ఒడిసి కి చెందిన సల్మా న్ ను 108 ద్వారా కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు.



## వైఎస్సార్సీపీతోనే పేదలందరికి మేలు

**- శింగనమల వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని రామిరెడ్డి, గాయత్రి, హమాలి కాలనీలలో పార్టీ నాయకులతో కలసి ఆయన పర్యటించారు.ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికలలో "ఫ్యాన్ " గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.వీరాంజనేయులు మాట్లాడుతూ.. జగనన్న ప్రభుత్వం అవినీతికి తావు లేకుండా అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించాలని కోరారు. అమలు కాని వాగ్దానాలతో, ఉమ్మడి పొత్తులతో టీడీపీ ప్రజల్లోకి వస్తుందని వారిని నమ్మవద్దన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

### పెద్దమ్మ గుడి గోడ నిర్మాణానికి రూ.2 లక్షలు విరాళం

మండల కేంద్రంలోని హమాలీ కాలనీలో ఉన్న శ్రీ పెద్దమ్మ గుడి చుట్టూ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబ శివారెడ్డి సహకారంతో వైస్సార్సీపీ మండల నాయకులు ఆలూరు రమణారెడ్డి దాదాపు రూ.2.00 లక్షలు విరాళంగా అందజేశారు.అడిగిన వెంటనే గుడి గోడ నిర్మాణానికి అందించిన ఎమ్మెల్యే దంపతులకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పనిచేయండి

**- పార్టీలో చేరిన కార్యకర్తలకు నియో జకవర్గ కందికుంట సూచన**



**కదిరి, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోదాదేవి అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా ప్రతి కార్యకర్త 50 రోజుల పాటు శ్రమించి పని చేయాలని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పార్టీలో చేరిన కార్యకర్తలకు సూచించారు. మంగళవారం కదిరి పట్టణంలోని కందికుంట స్వగృహంలో నంబులపూలకుంట మండలం ధనియాని చెరువు పంచాయతీ గోవింద రాజుపల్లి గ్రామానికి చెందిన 20 కుటుం బాలు వైసీపీని వీడి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఈ కార్యకర్తలకు కందికుంట వెంకట ప్రసాద్ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడు తూ ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల తోపాటు ప్రతి కుటుం బానికి వివరించాలని, మీ బూత్ లో మెజార్టీ ఓట్లు పడేలా ప్రతి కార్యకర్త ప్రజలను మెప్పించాలని సూచిం చారు. 20 ఏళ్లుగా కందికుంట వెంకటప్రసాద్ కదిరి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నా రని, కందికుంట కుటుంబానికి ఎమ్మెల్యేగా గెలుపొందితే నియోజకవర్గంలో మరింతగా అభివృద్ధి సంక్షేమాన్ని చేపడతా రని ప్రజలకు వివరిం చాలన్నారు. పార్టీలోకి చేరిన వారిలో రెడ్డప్ప రెడ్డి, చిన్న రెడ్డప్పరెడ్డి, రాము, నడిపి రెడ్డిప్ప రెడ్డి, సుధాకర్ రెడ్డి, శివారెడ్డి, శీనా, శివ య్య, సూరి, రమ ణప్ప నాయుడు, రాజారెడ్డి, కె.రెడ్డిప్ప రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, శ్రీహరి నాయుడు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, కేపీ అంజనప్ప నాయుడు, అక్కులప్ప, కుమార్ నాయుడు, కొండయ్య, హనుమంతు రెడ్డి, రామ్మోహన్ నా యుడు, రెడ్డప్ప, హరి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఎన్నికల ప్రచారానికి టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి సునీల్ శ్రీకారం



**మడకశిర మేజర్ న్యూస్** : ఎన్నికల నగర మ్రోగిన నేప థ్యంలో బుధవారం నుండి టిడిపి, జనసేన, బిజెపి కూటమిల పార్టీ మడకశిర నియోజక వర్గ అభ్యర్థి డాక్ట రు సునీల్ కుమార్ రెండు గ్రామపంచాయిలలో ప్రచారం చేపట్టడానికి ఉమ్మడి పార్టీ శ్రేణులతో కూడి సంసిద్ధుల య్యారు. అనాది కాలంగా ఎన్నికల గంట మ్రోసిన మరుక్షణం ప్రతిసారి పార్టీ ఏదైనప్పటికి సెంటిమెంట్గా కలిసొచ్చే దేవ మూలలో వుండే చంద్రకచర్ల గ్రామంలో పని మొదలెడితే విజయం కలిసోస్తుందన్న భావన ఈ ప్రాంత రాజకీయ నేతల్లో నాటుకు పోయివుంది. ఇందులో భాగంగానే రాజకీయ ఉందండులు సైతం ఎన్నికల ప్రచారాన్ని చంద్రక చర్ల గ్రామంలో వెలసిన ఆంజ నేయ స్వామిని దర్శించు కొని, ప్రత్యేక పూజలు నిర్వ హించి ప్రచారానికి శ్రీకారం చుడుతూ రావడం పరిపాటి గా మారింది. ఇందులో భాగంగా బుధవారం నుండి ఉమ్మడి పార్టీల టిడిపి అభ్య ర్థి డాక్టర్ సునీల్ కుమార్ చంద్రక చర్ల గ్రామం నుండి ప్రచారానికి నిర్ణయిం చుకొన్న షెడ్యూల్ ప్రకారం రెండు గ్రామపంచాల నుండి శ్రీకారం చుడుతున్నారు. తొలుత చంద్రకచర్ల గ్రామం నుండి తొలుతగా ప్రచారం చేపట్టి అనంతరం భీమరాయనపల్లి, కొత్తలం, మరువపల్లి, దిగువ అచ్చంపల్లి, ఎగువ అచ్చం పల్లి అనంతరం గౌదనహళ్ళి పంచాయితి పరిధిలో అదుగి డి తొలుత జమ్మానపల్లి, తురక వాండ్లపల్లి, గౌడనహ ళ్ళి లతో తొలి రోజు ప్రచారం నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి పార్టీలకు చెందిన శ్రేణులందరు విశేష సంఖ్యలో తరలి వచ్చి ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక టిడిపి కార్యాలయం పిలుపి చ్చింది.

## అమడగూరులో పల్లె ఎన్నికల ప్రచారం

**- పల్లెకు ఘన స్వాగతం పలికిన తెదేపా శ్రేణులు**

**అమడగూరు, మేజర్ న్యూస్ :**

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎన్ని కల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగు తూ తెలుగుదేశం పార్టీ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. తెలు గుదేశం పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు, ప్రజలందరి భవిష్యత్తు బాగుపడుతుం దని, చంద్రబాబు నాయుడు ముందుచూపు పాలన మన పిల్లలకు ఎంతో అవసరమని తెలియ జేశారు. సూపర్ సిక్స్ పథకాలు ద్వారా బడు గు బలహీన వర్గాల భవిష్యత్తు మారనుం దని కావున ప్రజలం దరూ ఏకతాటిపై నిలబడి సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ సంద ర్భంగా ప్రజలు పలు సమస్యలు పల్లె దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మహమ్మదాబాద్ కు చెందిన ఆరు కుటుం బాలు ప్రచారంలో ఉన్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. గతం లో బెదిరించి పార్టీ మారేలా చేశారని చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో పల్లె మీద అభిమానంతో తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరామని పల్లె రఘునాథ్ రెడ్డి తమ కు తప్పకుండా న్యా యం చేస్తారన్న ధీమా తమకుందని ఈ సంద ర్భంగా వారు తెలియ జేశారు. మహమ్మదాబాద్ కు చెందిన ఆంజనేయులు, చల పతి, సాయి తేజ, వినయ్, అవుల వెంకటేష్, శ్రీరాములు వడ్డిపల్లి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సంద ర్భంగా పల్లె వారికి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సత్యసాయి విద్యార్థుల గ్రామ సేవ

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :**



సత్యసాయి విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న 2024 సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు గ్రామ సేవ నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా పుట్టపర్తి రూరల్ మండల కేంద్రంలోని అడవి ప్రాంతం అయిన అమగొండ పాల్యం, రాజప్ప గారి పల్లి, పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో ఈ గ్రామ సేవ నిర్వహించారు. గ్రామసేవే రామసేవ, మానవసేవే మాధవసేవ అనే నినాదంతో సత్యసాయిబాబా చూపిన బాటలో తమ వంతుగా ఈ చిన్న కార్యక్ర మం నిర్వహించినట్లు ఆ విద్యార్థినిలు పేర్కొన్నారు. అడవి ప్రాంత మైన అమగొండపాలెం లో గ్రామ సేవలో పాల్గొనడం తమకెంతో మధురానుభూతినిచ్చిందని ఆ విద్యార్థినిలు సంతోషం వ్యక్తం చేశారు.

## ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

తాడిపత్రి మేజర్ న్యూస్: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి వైఎస్ఆర్ సిపిని ఆశీర్వదించండి అంటూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడపత్రి పట్టణ పరిధిలోని పాతకోటలో మంగళవారం పర్యటించారు. వార్డులో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు.ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ పర్యటించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో వై.యస్.ఆర్.సి.పి ప్రభుత్వానికి అండగా నిలిచి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సి పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నమో భగవతే...రుద్రాయ నమః

**– వైభవం.. చంద్రమౌళీశ్వరుడి బ్రహ్మ రథోత్సవం – తరలివచ్చిన భక్తజనం– విద్యుత్ దీపాలంకరణలో నూతన శోభను సంతరించుకున్న గవి మఠ ప్రాంగణం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి మహారథోత్సవం వైభవంగా నేత్రానంద భరితంగా సాగింది. మంగళవారం దశమి ఆరవ రోజు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అర్చకులు విరుపాక్షి గవి మఠంలో వెలసిన లింగ రూపంలో ఉన్న సిద్దేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం సాయంత్రం గవి మఠం పీఠాధిపతులు శ్రీ చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశానుసారం సహాయ కమిషనర్, మేనేజర్ చిట్టెమ్మ, ఉత్తరాధికారి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వామి, ఆదోని చౌకి మఠం పీఠాధిపతులు కళ్యాణ స్వామి ఆధ్వర్యంలో అర్చకులు శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి మహా రథం వద్దకు చేర్చారు. తదుపరి భూత శాంతి నిర్మూలనకు బలిహరణం పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. నిర్దేశిత సమయం సాయంత్రం దశమి 4.35 నిమిషములకు ఉత్సవ మూర్తిని రథంపై కొలువు తీర్చారు. తదనంతరం నమో భగవతే రుద్రాయ నమః.. చంద్రమౌళీశ్వర నమో నమః అన్న వేలాదిమంది భక్తజన సందోహం నడుమ స్వామివారి బ్రహ్మ రథోత్సవం గవి మఠం పురవీధుల వెంబడి శోభాయమనంగా జరిగింది. బ్రహ్మ రథాన్ని భక్తులు ఎదురు బసవన్న గుడి వరకు రాగి తిరిగి గవి మఠం ప్రాంగణానికి చేర్చారు. వేలాది మంది భక్తజనం రథం పైకి అరటి పండ్లు విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, గ్రామ సర్పంచ్ మీనుగ లలిత పాలకవర్గం సభ్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో మేళ తాళాల మంగళ వాయిద్యాలు నడుమ గవి మఠానికి చేరుకొని ఆనవాయితీగా మహా రథానికి గజమాలలు సమర్పించారు. రథోత్సవంలో గవి గజలక్ష్మి (ఏనుగు) ప్రత్యేక ఆకర్షణగా చూపరులను ఆకట్టుకుంది. గవి మఠ ప్రాంగణం రాత్రి రంగురంగుల విద్యుత్తు దీపాలతో వెలుగు లీనింది. రాత్రి భక్తి ప్రవచనములు, ధార్మిక ఆధ్యాత్మిక ప్రబోధన కార్యక్రమాలు నిర్వహించారు. రథోత్సవం లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గుంతకల్ డిఎస్పి శివ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ అర్బన్ సీఐ సురేష్ బాబు, రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, వీరశైవ సంఘం ప్రతినిధులు పెద్ద వీరప్ప, పాల్తూరు శంకర్, ఎంపీ. మల్లికార్జున, సిబ్బంది నారాయణస్వామి, మధు, రఘు రాములు, కరిబసీ, వెంకటేశులు, గణేష్, గోపి, దండా వెంకటేశులు, మంజునాథ్ భక్తజనం పాల్గొన్నారు.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి , శెట్టూరు, రాయదుర్గం


## 30 కుటుంబాలు
# టిడిపిలోకి చేరిక

**–అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం – జేసి ప్రభాకర్ రెడ్డి**



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని చిన్న విభమానిమీదకు చెందిన 30 కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. జగన్ చేస్తున్న మోసాన్ని బట్టి పార్టీ మారుతున్నట్లు హాజీపిర, కృపాకర్, కృష్ణమూర్తి, విరూపాక్ష తెలిపారు. అంతేకాదు దేశంలో దోపిడీ ప్రభుత్వం సాగుతుందన్నారు. అనంతరం తాడిపత్రి మున్సిపల్ టిడిపి నాయకుడు జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఏదో చూపిస్తానని గెలిచి మా చెత్త చాటడమే కాదు గ్రామంలో ఎంత అభివృద్ధి చేస్తామో చూడండి అంటూ జేసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రజలు మహిళలు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెంబర్ చవ్వా గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రంగయ్య, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, నీలకంఠ, మధురాజు, బొట్టు శేఖరు, పర్మి చరణ్, విజయ్, పాల నారాయణస్వామి, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇన్చార్జ్ అలవ కొండ చందు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు
# అంకురార్పణం

**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనర సింహస్వామి బ్రహ్మోత్సవాలలో మంగళవారం రాత్రి అంకురార్పణ కార్యక్రమం ఆలియా ప్రధాన అర్చకులు శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహిం చారు. రావి చెట్టు కింద ఉంటే పుట్టమన్ను తీసుకొని నవధాన్యా లతో మంత్రోచ్చా రణాలు చేస్తూ అష్టది క్పాలకుల ద్వారా దేవతలను స్వామి వారి బ్రహ్మోత్స వాలకు ఆహ్వానించారు. సంద ర్భంగా శ్రీవారికి ప్రత్యేక పుష్పాలతో అలంక రణ గావించగా.. ఆలయ ప్రధాన అర్చ కులు ఏవీ నరసింహా చార్యులు యాగం నిర్వహించి స్వామి వారికి నవధాన్యాలు సమర్పించారు. ఉభ యదారులుగా బెంగ ఊరుకు చెందిన నాగేశ్వరరావు వ్యవహ రించారు. కార్యక్రమం లో ఆలయ సహాయ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాల్లోకి..
# నో మొబైల్.. నో ఫోటో..

**– ఎంఈఓ లను ఆదేశించిన ఏసి గోవింద్ నాయక్**


ఏసీ గోవింద్ నాయక్

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షా కేంద్రా ల్లోకి ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ లు అనుమతించకూ డదని మరోసారి ఏసీ గోవింద్ నాయక్ స్పష్టం చేశారు. తొలి రోజు తెలుగు పరీక్ష రాస్తున్న విద్యార్థుల ఫోటోలు పలు మండలాలకు సంబంధించి వివిధ దినపత్రికల్లో ప్రచురితమయ్యాయి. దీన్ని సీరియస్ గా పరిగణించిన ఏసీ గోవింద నాయక్ వెంటనే ఫోన్ ద్వారా ఆయా ఎంఈఓ లకు క్లాస్ ఇచ్చారు. అవి పాత ఫోటోలా లేక ఎవరైనా తీసి పంపించారా.. తక్షణమే ఆరా తీయాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలు రాసే ఫోటోలు బయటకు వస్తే బాధ్యులపై ఆర్జెడి, డీఈవో ఆదేశాల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతించమని ఏసి గోవింద్ నాయక్ పునరుద్ఘాటించారు.

## హిందీ పరీక్షకు 1903 మంది విద్యార్థులు గైర్హాజరు..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షలలో భాగంగా మంగళవారం నిర్వహించిన హింది పరీక్షకు 32,301 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 30,398 మంది విద్యార్థులు హాజరయ్యారు. 1903 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, ఏసి గోవింద్ నాయక్ తెలిపారు. ఓపెన్ స్కూల్ పరీక్షల్లో భాగంగా ఇంటర్మీడియట్ 1320 మంది విద్యార్థులు హాజరు కావాల్సి 1200 మంది విద్యార్థులు హాజరు కాగా.. 120 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఓపెన్ పదవ తరగతికి 23 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 22 మంది హాజరు కాగా ఒకరు గైహాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# పోలీసు అధికారులపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలి

- బికే పార్థసారథి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరి పేట బొప్పాడి "ప్రజాగళం" సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నాతాధి కారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికే పార్థసారథి పేర్కొన్నారు. లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం, బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో నభవిష్యత్ అన్నట్టు విజయవంతమైంది. మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారు. ప్రధానమంత్రి ఈ సభ ద్వారా ఒకటి స్పష్టం చేశారు. ఏపీ ప్రజల కష్టాలు తనకు తెలుసని, వచ్చే ఐదేళ్లు ఎంతో కీలకమైనవని ఆయన చెప్పారు. ఏపీ ప్రజలకు అండగా ఉంటానన్నారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని,అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలుస్తోందని, ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపునిచ్చారు. ఆరోగ్య శ్రీ సహా అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటోందని ప్రధాని చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజం. లక్షలాదిమంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా అంటు ప్రశ్నించారు. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. స్వయంగా ప్రధాని హాజరైన సభ వైపు జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా, పోల్స్ ఎక్కినవారు దిగాలని, వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని స్వయంగా ప్రధానే చెప్పారంటే పోలీసు వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రధానమంత్రి సభలో క్రౌడ్ మేనేజ్ మెంట్ బాధ్యత ఎవరిది అని, అధికారులను ఏర్పాటుచేసి, జనాన్ని నియంత్రాంచాల్సిన బాధ్యత సీనియర్ పోలీసు అధికారులకు లేదా, మరి ఎందుకు నిర్లక్ష్యం వహించారో తేలాలి. ప్రధాని భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పోలీస్ బాస్ లు ఎందుకు పట్టించుకోలేదో చీఫ్ ఎలక్షన్ కమిషన్ సమగ్ర విచారణ చేయాలి. జగన్ రెడ్డి ప్రభుత్వంతో పాటు అందులో పనిచేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారని బికే పార్తసారథి తెలిపారు.

## సజావుగా రెండో రోజు

# పదో తరగతి పరీక్షలు

-1172మంది విద్యార్థులు హాజరు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పదో తరగతి పరీక్ష సజావుగా జరిగింది. మంగళవారం రెండో రోజు హిందీ పరీక్షను ఐదు కేంద్రాల్లో నిర్వహించారు. 65075 పరీక్షా కేంద్రం ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 255 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 223 మంది హాజరయ్యారు. 32 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రం 65076 జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో 247 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 228 మంది పరీక్ష హాజరు కాగా 19 మంది పరీక్షకు హాజరు కాలేదు. పరీక్ష కేంద్రం 65077 జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 253 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 226 మంది పరీక్ష కు హాజరయ్యారు. 27 మంది గైర్హాజరయ్యారు. 65078 పరీక్షా కేంద్రం శ్రీ వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు 260 ముందు విద్యార్థులకు గాను 254 మంది హాజరు కాగా 6 మంది పరీక్షకు హాజరు కాలేదు. 65079 ఏవిఆర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల పరీక్షా కేంద్రానికి 250 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 241 మంది విద్యార్థులు హాజరయ్యారు. 9మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పట్టణంలో ఐదు కేంద్రాల్లో 1265 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 1172 మంది హాజరయ్యారు. 93 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలంలో 3 పరీక్షా కేంద్రాల్లో 716 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 679 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎర్రి స్వామి, తిమ్మప్ప తెలిపారు. 37 మంది విద్యార్థులు గైర్హజరైనట్లు అధికారులు తెలిపారు.

# ఎస్సీలకు ఇంటి పట్టాలు ఇస్తే అవి తప్పుడు పత్రాలు అంటారా?

- మండల వైయస్సార్సీపి నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల వైఎస్ఆర్సిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సోమవారం జరిగిన టిడిపి నాయకుల విలేకరుల సమావేశంలో దుద్దే కుంట గ్రామంలో ఎస్సీలకు తప్పుడు పట్టాలి ఇచ్చారని, పట్టాలలో హద్దులు లేవని, వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని విశ్వేశ్వర రెడ్డిని ప్రజలు చీదరించుకుంటున్నారనడం సిగ్గుచేటు అన్నారు. దుద్దేకుంట గ్రామంలో అడిగిన ప్రతి ఎస్సీ కులస్తులకి అర్హత ఉన్నవారికి పట్టాలే ఇవ్వాలని ఉద్దేశంతో డిసెంబర్ నుంచి చర్యలు చేపడితే మార్చిలో పట్టాలు ఇవ్వడం జరిగిందని కానీ పట్టాలు పార్టీకి సంబంధం లేకుండా లాటరీ పద్ధతిలో ఇవ్వాలనే ఉద్దేశంతో హద్దులు కాలంలో కాళీ పెట్టడం జరిగిందని లాటరీ వేసిన తక్షణమే ఎవరికీ స్థలము కేటాయిస్తారో దాని ప్రకారం హద్దులు రాసుకోవాలని ఉద్దేశంతో 201 సర్వేనెంబర్ లో 150 మందికి ఎస్సీ కులస్తులకు పట్టలు ఇవ్వడం జరిగిందన్నారు. దీనిని తప్పుడు పట్టాలు ఇచ్చారని చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. మా ప్రభుత్వంలో పట్టాలిచ్చాం స్థలాలు చూపించాం కానీ బెలుగుప్ప గ్రామంలో టిడిపి ప్రభుత్వంలో 2019లో ఎన్నికల ముందు ఎస్సీలకు ఇచ్చిన పట్టాలలో సర్వేనెంబర్ లేవు, హద్దులు లేవు, పట్టాల నంబర్ లేకుండా ఇవ్వడం మీకే తగునని మీరే తప్పుడు పట్టాలిచ్చారని, స్థలాలు కూడా చూపించలేదన్నారు కానీ మా ప్రభుత్వం అలా చేయడం జరగదన్నారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రజలను ఓట్లు అడగడానికి విశ్వేశ్వర్ రెడ్డి పోతే ప్రజలు చీదరించుకుంటున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ప్రతి గడపకు పోతుంటే ప్రజలు హారతులు పెట్టి స్వాగతం పలుకుతున్నారని కానీ మీ నాయకుడు కేశవ్ మాదిరిగా నాలుగు సంవత్సరాల కాలంలో అలాగే కరోనా టైం లో లేకుండా పోయి ఎన్నికల సమయంలో వచ్చి అవివిస్తాం ఇవి ఇస్తాం చెప్పి ప్రజలను మబ్బు పెట్టి ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని కానీ ఎవరి వల్ల మంచి జరిగిందో ప్రజలకు తెలుసని అలాంటి మంచి నాయకులకు ఓటు వేసి గెలిపిస్తారన్నారు. అభివృద్ధి అంటున్నారే అభివృద్ధి అంటే నాయకులు అభివృద్ధి చెందడం కాదని ప్రజల అభివృద్ధి చెందాలన్నారు. బెలుగుప్ప మండలంలో సంక్షేమ పథకాల కింద మండల వ్యాప్తంగా 400 కోట్లు ప్రజలకు నేరుగా వారి ఖాతాలో వేయడం జరిగిందని అంతేగాక నాడు నేడు కింద 22 కోట్ల ఖర్చు పెట్టి పాఠశాల ముఖచిత్రాన్నే మార్చిన ఘనత మా ప్రభుత్వానిదే అన్నారు. అంతేగాక మండల వ్యాప్తంగా 14 కోట్లతో ఏడు గ్రామాలకు తారు రోడ్లు వేశారన్నారు. అంతేగాక బెలుగుప్ప గ్రామంలో రెండు కోట్లతో ప్రభుత్వాసుపత్రి అలాగే పశు వుల ఆసుపత్రి 30 లక్షలతో నిర్మించడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో 1700 ఇండ్ల నిర్మించామన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి పట్టా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి వారికి అందించామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో ఎన్ని సంక్షేమలు పథకాలకు, అభివృద్ధి పనులకు ఎంత ఖర్చు పెట్టారు పేపర్ ముఖంగా తీసుకువచ్చి ప్రతి గ్రామ సచివాలయంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలకు ఎంతో నగదు వారి ఖాతాలో పడింది చూసుకోవాలని అప్పుడు ఏ ప్రభుత్వంలో మంచి జరిగిందో మీకే తెలుస్తుదన్నారు. ఇంకొక్కసారి టిడిపి నాయకులు పెట్టే ప్రెస్ మీటుకు మేము స్పందించేది లేదని తేల్చి చెప్పారు. ఇంకా ప్రజాక్షేత్రంలోనే తెలుసుకుంటామని త్వరలో జరగబోవు ఎన్నికల్లో విశ్వేశ్వర రెడ్డిని ఎమ్మెల్యేగా, జగనన్నను సీఎం గా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, మండల కన్వీనర్ మచ్చన్న, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, జేసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, సర్పంచ్ రామి రెడ్డి నాయకులు పురుషోత్తం రాజు, పాతన్న రాజగోపాల్, తిమ్మారెడ్డి, కరుణాకర్, గురుమూర్తి చేక్కెతిప్పేస్వామి, నరిగన్న, శ్రీనివాస నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

- పరిపూర్ణానంద స్వామి వెల్లడి



**హిందూపురం మేజర్ న్యూస్:–** హిందూ పురం పార్లమెంట్ నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని జయహెూ హిందూపూర్ ర్యాలీలో శ్రీ పీఠం శ్రీ పరిపూర్ణానంద స్వామీజీ పేర్కొన్నారు. హిందూపురం పార్లమెంట్ టికెట్ ను ఆశిస్తున్న పరిపూర్ణానంద స్వామి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో జయహెూ హిందూపూర్ భారీ ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు సూగురు ఆంజనేయస్వామి దేవస్థానం నుండి అంబేద్కర్ సర్కిల్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురం పార్లమెంట్ స్థానం బిజెపికి కేటాయించి నాకు టికెట్ వస్తే పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలను అభివృద్ధి చేసి చూపిస్తానని కార్పొరేట్ కంపెనీలను జిల్లాకు ఆహ్వానించి వేల సంఖ్యలో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బిజెపికి ముస్లిం మైనార్టీలకు ఎప్పుడు అండగానే ఉంటుందని వారి రక్షణ కోసం ఎంతో కృషి చేస్తుందని కాశ్మీర్లో ఉన్న ముస్లిం మైనార్టీలను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ చారు కీర్తి, సీనియర్ నాయకులు సురువు రామాంజనేయులు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి,పెద్ద ఎత్తున బిజెపి నాయకులు విశ్వ హిందూపరిషత్, బజరంగ్ నాయకులు హిందూపురం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు నుండి ఎన్నికల ప్రచారం

# ప్రారంభించిన ఇనయతుల్లా



**లేపాక్షి మేజర్ న్యూస్:–** మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో మంగళవారం నాడు ఎంహెచ్ ఇనాయకుల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, త్వరలో జరగనున్న ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంహెచ్ ఇనయతుల్లా అభ్యర్థిగా ఉంటారని పేర్కొన్నారు. ఎంహెచ్ ఇనయతుల్ల మాట్లాడుతూ, గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను హిందూపురం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో ఉంటానని తనను ఆశీర్వదించాలని కల్లూరు ప్రజలను కోరారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కల్లూరు సుబ్బారావు పుట్టిన గడ్డ నుండి తాను ఎన్నికల ప్రచారం ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కదిరప్ప జిల్లా ఏపీసీసీ సభ్యులు శ్యామ్ కిరణ్ కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు రామాంజనేయులు, హిందూపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు హనుమంత రాయుడు, లేపాక్షి ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షులు గంగాధరప్ప, కల్లూరు పంచాయతీ కన్వీనర్ నాగిరెడ్డి, నాయకులు మోహన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ స్థలం ఎమ్మార్పీఎస్

# సంఘానికి సంబంధించినది



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటు వంటి సావిడి స్థలం భవన నిర్మాణం కోసమే ఎన్నో సార్లు పత్రాలు సమర్పించు కున్నామని ఎమ్మార్పీఎస్ నాయ కులు తదితరులు విలేకరులు సమా వేశం నందు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రికి కావాలని మేము కూడా ఆర్డీవోకి కలెక్టర్ కి ఫిర్యాదు చేసుకున్నాము ఇది ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన తో ఒకరిపై ఒకరు నిందలు వేసుకున్నారు. ఒకవేళ ప్రభుత్వ ఆసుపత్రికి ఈ స్థలం పేపర్ ద్వారా ఈ స్థలం కోసం మేము దాదాపు రెండు లక్షల రూపాయలు ఖర్చు చేసుకొని ఫిర్యాదు చేశాము. ఈ స్థలం మాకు సంబంధించిన ఎందుకంటే మేము కూడా కొన్ని సంవత్సరాల నుండి పోరాడుతున్నాము కొరకే ఈ స్థలం మాదేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశు, సుంకన్న, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో తొలిసారిగా ఐదేళ్ల బాలుడికి బెలూన్ యాంజియోప్లాస్టీ

- కాళ్లకు రక్తసరఫరా తగ్గడంతో ఇబ్బంది పడిన జీవన్
- పిల్లల్లో 0.06% నుంచి 0.08% మందికే వచ్చే అత్యంత అరుదైన సమస్య
- అత్యాధునిక చికిత్స చేసిన కిమ్స్ సవీరా వైద్యుడు డాక్టర్ మూడే సందీప్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పిల్లలు ఆడుకుంటున్నప్పుడు త్వరగా అలసిపోతున్నా, వయసుకు ఉండాల్సినంత బరువు లేకపోయినా వెంటనే తల్లిదండ్రులు గమనించుకోవాలి. సమయానికి గుర్తిస్తే ఎంతటి తీవ్ర సమస్యకైనా పరిష్కారం ఉంటుంది. అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గం ప్రాంతానికి చెందిన జీవన్ అనే ఐదున్నరేళ్ల బాలుడి విషయంలో ఇలాగే జరిగింది. ఇంత చిన్న వయసులోనే అతడి కి బెలూన్ యాంజియోప్లాస్టీ చేయాల్సి వచ్చింది. బాలుడి సమస్యను, అతడికి అందించిన చికిత్స వివరాలను అనంత పురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి చెందిన సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ మూడే సందీప్ తెలిపారు.



“జీవన్ చాలా త్వరగా అలసిపోతుండటంతో స్కూల్లో ఆటలు సరిగ్గా ఆడుకోలేకపోతు న్నాడని అతడి తల్లిదండ్రులు తొలుత ఆర్డీటీ ఆస్పత్రిలో చూపించారు. అక్కడ సమస్యను గుర్తించిన వైద్యులు వెంటనే కిమ్స్ సవీరా ఆస్పత్రికి రిఫర్ చేశారు. అతడి కాళ్లకు రక్తసరఫరా చాలా తక్కువగా ఉండటంతో పాటు చేతులకు మాత్రం చాలా ఎక్కువగా ఉంటోంది. అతడికి వెంటనే 2డి ఎకో, సీటీ స్కాన్ లాంటి పరీక్షలు చేయగా, బృహద్ధ మని మడత పడిపోయి, రక్తసరఫరా నిలిచి పోయినట్లు తెలిసింది. దీన్ని వైద్య పరిభాషలో కార్క్టేషన్ ఆఫ్ అయోర్టా అంటా రు. ఇది సాధారణ పిల్లల్లో 0.06% నుంచి 0.08% మందికే వచ్చే అత్యంత అరుదైన సమస్య. అదే పుట్టుకతోనే గుండె సమస్య ఉన్న పిల్లల్లో అయితే ఇది 6-8% మందికి వస్తుంది. దీనికి చికిత్స చేయకుండా వదిలేస్తే గుండె కవాటాల వ్యాధి, వెంట్రిక్యులర్ డిస్‌ఫంక్షన్, బృహద్ధమని వాపు, మెదడుకు సంబంధించిన రక్తనాళా ల సమస్య లాంటివి వస్తాయి. సమస్య తీవ్రంగా ఉండటంతో బాలుడికి బెలూన్ యాంజియోప్లాస్టీ చేయాలని నిర్ణయించాం. తల్లిదండ్రులు బాగా పేదవారు కావడంతో ఇదంతా పూర్తి ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకంలోనే చేశాం. ఇలాంటి సమస్యకు బెలూన్ యాంజియోప్లాస్టీ ద్వారా ఎండోవా స్క్యులర్ రిపేర్ చేయడం ఎప్పటినుంచో ఉంది. కానీ, 25 కిలోల కంటే తక్కువ బరువున్న పిల్లలకు బృహద్ధమని పరిమా ణం కూడా చిన్నగా ఉంటుంది కాబట్టి స్టెంట్ వేయరు. ఈ కేసులో బాలుడి వయసు బాగా తక్కువ కావడంతో చేతి నరం ద్వారానే యాంజియోప్లాస్టీ చేయాలని నిర్ణయించాం. ఇలా చేయడం ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే మొట్టమొదటిసారి. యాంజియోప్లాస్టీ చేసి, మడత పడిన బృహద్ధమనిని సరి చేసిన కొద్ది సేపటికే బాలుడి కాళ్లకు రక్తసరఫరా పూర్తిస్థాయిలో జరిగింది. మూడు రోజులు పరిశీలనలో ఉంచిన తర్వాత అతడిని డిశ్చార్జి చేశాం” అని డాక్టర్ మూడే సందీప్ వివరించారు. తమ కుమారుడికి ఇన్నాళ్లుగా ఉన్న సమస్యను కేవలం కొద్ది గంటల్లోనే దూరం చేసినందుకు జీవన్ తల్లిదండ్రులు కిమ్స్ సవీరా ఆస్పత్రి యాజమాన్యానికి, ముఖ్యం గా సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ మూడే సందీప్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో పారదర్శక ఎన్నికల నిర్వహణే లక్ష్యం

- అక్రమాలకు తావులేకుండా రంగంలోకి ప్రత్యేక బృందాలు - జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు-2024 జిల్లాలో పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహిం చడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులో ఉందన్నారు. ప్రజలు సహకరించి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పకుండా పాటించడంతో పాటు ప్రశాంత ఎన్నికలకు దోహదపడాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా నిరంతర నిఘా... విస్తృత తనిఖీలు చేపట్టామన్నారు. ఇతర రాష్ట్రాల నుండీ లిక్కర్, డబ్బు, మాదక ద్రవ్యాలు, మారణాయుధాలు జిల్లాలోకి రాకుండా కర్నాటక సరిహద్దుల్లో 20 చెక్ పోస్టులు... జిల్లా సరిహద్దుల్లో 3 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ చెక్ పోస్టులోను నలుగురు సిబ్బంది 24/7 విధుల్లో ఉంటూ కర్నాటక నుండీ జిల్లాలోకి వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. వీటితో పాటు డైనమిక్ చెక్ పోస్టులు 4 ఉన్నాయి. ఇందులో పోలీసులు, సెబ్ సిబ్బంది ఉంటూ అక్రమ రవాణాలపై నిఘా మరియు తనిఖీలు నిర్వహిస్తూ అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. ఎం సీ సీ టీమ్స్(మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ) 45 జిల్లాలో ఉన్నాయి. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరుగకుండా ... ఎన్నికలలో ప్రలోభాలకు తావులేకుండా ఈ బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి. వీటితో పాటు 24 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ , 24 ఫ్లయింగ్ స్క్వాడ్స్ రంగంలోకి దింపామన్నారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని సమస్యాత్మక గ్రామాలు మరియు పట్టణాలలోని కాలనీలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. ఎన్నికల వేళ ఎలాంటి గొడవలు, అల్లర్లు, హింసకు దూరంగా ఉండాలని సూచిస్తున్నామ న్నారు. అంతేకాకుండా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా కేంద్ర సాయుధ బలగాలచే కవాతు, విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల వేళ ఎవరైనా ప్రలోభపెట్టినా... ఓటర్లకు మరియు రాజకీయ పార్టీల నాయకులకు భద్రతాపరమైన ఇబ్బందులు/ సమస్యలు ఉంటే తన ఫోన్ నంబర్ 9440796800 కు లేదా జిల్లా స్పెషల్ బ్రాంచి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం నంబర్ 9392918293 కు చేర వేయాలన్నారు. ఓటర్లకు ఏవేని సమస్యలు ఎదురైనా, ఎక్కడైనా శాంతిభద్రతల సమస్యల తలెత్తె అవకాశమున్నా, ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగే వీలున్నా వెంటనే తెలియజేయాలన్నారు.

## వికలాంగుల పింఛన్‌ను రూ.6 వేలుకు పెంచాలి

- వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వికలాంగుల పింఛన్ ను రూ. 3 వేలు నుండి రూ. 6వేలుకు పెంచాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడలో మాచినేని బసవపు న్నయ్య విజ్ఞాన కేంద్రం హాల్లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగిన విహెచ్పీస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పెద్దన్న మాట్లాడుతూ వికలాంగులకు ఒహెచ్ 56 రోస్టర్ ను బదిరిల 31 రోస్టర్ ను 10లోపు మార్చాలని ,వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి వికలాంగులకు అంతోదయ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచాయతీలను మున్సిపాలిటీలలో నగరపాలకలో బస్టాండ్లలో వికలాంగులకు షాపులు కేటాయించాలని వికలాంగులకు బస్సు ట్రైన్ లలో ఉచిత ప్రయాణం కల్పించాలని తదితర డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని విహెచ్పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





## మల్లు స్వరాజ్యంకు నివాళులర్పించిన సిపిఎం

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతిని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఎం కార్యాలయంలో నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రాంభూపాల్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రాజీలేని పోరాటం చేశారని రజాకారులకు వ్యతిరేకంగా పనిచేశారని ఎమ్మెల్యేగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలుగా కృషినందించారని తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం ఒక వీర నారీ అని చనిపోయేంతవరకు సిపిఎంతోనే ఉండి చివరి శ్వాస వరకు దాన్ని నమ్మిన మార్క్స్ సిద్ధాంతాన్ని నమ్మిన గొప్ప నాయకురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, కార్యదర్శి వర్గ సభ్యులు సుబ్బి రెడ్డి, ఈ యస్ వెంకటేష్, పెద్దన్న, నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, పెనుకొండ రమేష్, పెడబల్లి బాబా, రా మక్రిష్ణప్ప, అఫీస్ కార్యదర్శి సిద్దు తదితరులు పాల్గొన్నారు

## పేదరిక వృత్తికి జీవితాలు మృత్యువాత ముగ్గురిని కోల్పోయిన ఒకే కుటుంబం

- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు బంధువులు



తాడిపత్రి మేజర్ న్యూస్ : పేదరిక వృత్తికి ఒకే కుటుంబంలో ముగ్గురు మృత్యువాత పడ్డారు. తాడిపత్రి పట్టణంలోని నందలపాడు పీర్లమాన్యంలో ఉండే షహేన్షావలి (60) కుటుంబ జీవనాధారం కోసం ప్రతిరోజు గ్రామాలకు వెళ్లి సమోసాల వ్యాపారం చేసేవారు. వివరాల్లోకి వెళ్తే షహేన్షావలి సమోసాల వ్యాపారం ముగించుకొని గత వారం రోజుల కిందట ఇంటిముకంగా బయలుదేరాడు మార్గం మధ్యలోనే గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా మెరుగైన వైద్యం కోసం బెంగళూరు ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. బెంగళూరు ఆసుపత్రిలో వారం రోజులుగా చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. దీంతో కుటుంబ సభ్యులు షహేన్షావలి మృతదేహాన్ని అంబులెన్స్ లో తాడపత్రి కి తరలిస్తుండగా చెనే కొత్తపల్లి మండలం పరిధిలోని నాగసముద్రం గేటు వద్ద 44వ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు ను అంబులెన్స్ ఢీ కొట్టి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదంలో మృతిని భార్య షేక్ షకీలా, అల్లుడు షేక్ గౌస్ అక్కడికక్కడే మృతి చెందారు.మృతదేహాలను పోస్టుమార్టం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.మృతుడి కుమారుడు హాజీ (25) తీవ్ర గాయాలతో కోమా లో కి వెళ్లినట్లు బంధుమిత్రులు తెలిపారు.కుటుంబ పోషణకు జీవనాధారమైన షహేన్షావలి మృతి తో పాటు మృత్యుని భార్య, అల్లుడు మృతి చెందడం , మృతుని కొడుకు తీవ్ర గాయాలతో కోమాలోకి పోవడంతోబంధువుల రోదన తో కుటుంబంలో ఒక్కసారిగా తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

### నివాళులర్పించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



షహేన్షావలి కుటుంబంలో జరిగిన రోడ్డు ప్రమాదం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దృష్టికి రావడంతో మృత్యుని ఇంటి వద్దకు చేరుకుని పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుం బానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు 35 వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. నివాళులర్పించిన మైనార్టీ రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు హిరాపురం ఫయాజ్ భాష




షహేన్షావలి కుటుంబంలో జరిగిన రోడ్డు ప్రమాదం మైనార్టీ రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు హిరాపురం ఫయాజ్ భాష దృష్టికి రావడంతో మంగళవారం మృతిని ఇంటి వద్దకు చేరుకొని పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ఒకేసారి కుటుంబంలో ముగ్గురిని కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చావ్వ రాజశేఖర్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.